ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

సంపటి : 4	సంచిక :23	హైదరాబాద్	ఆదివారం	నవంబర్ 22 2026	పేజీలు : 4 వేల : 2/

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

లాల్ లక్ష్మీపురంలో...

సర్పంచ్, కార్యదర్శిపై వార్డుల ఆగ్రహం

- 1,5,6వ వార్డు లో స్తంభాలకు వెలగని వీధిలైట్లు..?.
- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని సర్పంచ్ ,కార్యదర్శి..
- రోడ్డుమీద వెళ్లేటప్పుడు చుట్టుపక్కల ముళ్ళ కంపలతో పాదాచార్యులకు కండ్లకు తగులుతున్నాయి.
- మున్సిపాలిటీ సిబ్బంది, ఉన్నారా లేరా ఎప్పుడొస్తున్నారు? ఎప్పుడు పోతారు.
- రిజిస్టర్లు లో సంతకాలు, ఫోటోలు. దిగుతారు ..
- ఆ ఊర్లో రోడ్లు మీద ఎక్కడున్నా చెత్త అక్కడే?.. మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారా లేరా.
- రాత్రి అయితే ఏ పాము ఏ తేలు వచ్చి కరుస్తాయో తెలవని పరిస్థితి.
- తక్షణమే అధికారులు స్పందించి గ్రామంలో ఎక్కడెక్కడ స్తంభాలకు లైట్ లేవు అక్కడ లైట్లు వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తుల డిమాండ్.
- రోజువారీగా గ్రామ పంచాయతీ లో మున్సిపాలిటీ సిబ్బంది, ఎంత మంది ఉన్నారు అనేది అధికారికంగా ప్రకటన చేయాలని ప్రజల అభిప్రాయం.
- వార్డ్ నెంబర్లను సైతం లెక్కచేయని గ్రామ సర్పంచి..
- పెళ్లిల,పేరంటాల పంచాయతీల మీద ఉన్న ప్రేమ గ్రామపంచాయతీ అభివృద్ధిపై ఎందుకు లేదు ఆ సర్పంచ్ కి..
- రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకత గ్రామంలో.
- పంచాయతీ సిబ్బంది విధుల నిర్వహణపై ప్రజల్లో అనుమానాలు.. అధికారుల జోక్యం కోసం ఎదురుచూపులు



రిజిస్టర్లలో సంతకాలు.. క్షేత్రస్థాయిలో పనులేవి?



పి. సైదులు, 6వ వార్డు

గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రిజిస్టర్లలో సంతకాలు చేయడం, ఫోటోలు దిగడం వరకే పరిమితమవుతున్నారా? క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు ఎందుకు కనిపించడం లేదని నిలదీస్తున్నారు. రోజువారీగా గ్రామ పంచాయతీలో ఎంతమంది సిబ్బంది విధులకు హాజరవుతున్నారు? వారికి కేటాయించిన విధులేమిటి? వారు ఏయే ప్రాంతాల్లో పనులు నిర్వహిస్తున్నారు? అనే వివరాలను అధికారులు బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

పెళ్లిళ్లు,పేరంటాలపై ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై ఏదీ?


గ్రామంలో నెలకొన్న సమస్యలపై సర్పంచ్ తీరును వార్డుల ప్రజలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. గ్రామంలోని అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉందని, కొన్ని వార్డుల సమస్యలను పదేపదే విన్నవించినా పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పెళ్లిళ్లు, పేరంటాలు, ఇతర కార్యక్రమాల పంచాయతీలపై చూపుతున్న ఆసక్తి గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ఎందుకు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. వార్డుల ప్రజల సమస్యలను పట్టించుకోని పాలనతో గ్రామంలో రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

అధికారులు స్పందించాలి.. ప్రజలకు భరోసా కల్పించాలి!




వి. పెద్దదనమ్మ, 3వ వార్డు

గ్రామంలో వెలగని వీధిలైట్లను తక్షణమే పునరుద్ధరించాలని, రోడ్ల పక్కన ఉన్న ముళ్లకంపలను తొలగించాలని, పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంచాయతీ సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా 1, 5, 6వ వార్డుల్లో నెలకొన్న సమస్యలపై తక్షణ చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా? లేక ప్రజలు సమస్యలతోనే కాలం వెళ్లదీయాల్సి వస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే.



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: గ్రామంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని లాల్ లక్ష్మీపురం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 1, 5, 6వ వార్డుల్లో వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రివేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సర్పంచ్, గ్రామ కార్యదర్శి దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం లభించడం లేదని వార్డుల ప్రజలు మండిపడుతున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు, అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

చీకట్లోనే కాలనీలు. ప్రాణాలకు ముప్పు!



పి. చంద్రగిరి,5వ వార్డు

గ్రామంలోని పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలకు లైట్లు ఉన్నా వెలగని పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా 1, 5, 6వ వార్డుల్లో రాత్రి వేళల్లో వీధులు చీకటిమయంగా మారుతున్నాయని పేర్కొంటున్నారు. చీకట్లో రాకపోకలు సాగించాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఉందని, విషపురుగులు, పాములు, తేళ్ల సంచారంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెలగని వీధిలైట్లను గుర్తించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

ముళ్లకంపలతో పాదచారులకు ఇక్కట్లు

మరోవైపు గ్రామంలోని రహదారుల పక్కన పెరిగిన ముళ్లకంపలు పాదచారులకు ఇబ్బందిగా మారాయని ప్రజలు వాపోతున్నారు. రోడ్లపై నడిచేటప్పుడు ముళ్ల కొమ్మలు కళ్లకు, శరీరానికి తగులుతున్నాయని చెబుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా మారిందని, రోడ్లపై ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోతున్నా తొలగించే వారు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాల్సిన సిబ్బంది విధులు ఎప్పుడు నిర్వహిస్తున్నారు? ఎప్పుడు వస్తున్నారు? ఎప్పుడు వెళ్తున్నారు? అన్నది ప్రజలకు అంతుచిక్కడం లేదని ప్రశ్నిస్తున్నారు.

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

సంపటి : 4	సంచిక :23	హైదరాబాద్	ఆదివారం	నవంబర్ 22 2026	పేజీలు : 4 వేల : 2/

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

చివరి క్షణంలో ఆగిన విడాకులు.... ప్రేమతో ఒక్క కౌగిలింత!

- సంతకం చేసేందుకు సిద్ధమైన భార్య
- భర్తను శాశ్వతంగా కోల్పోతాననే ఆవేదన
- విడిపోవడం ఇష్టం లేదంటూ భర్త సైగ
- కన్నీళ్లతో పెన్ను పక్కనపెట్టి కౌగిలింత



నవంబర్ 21 (మనప్రజాప్రతినిధి): విడాకుల పత్రాలపై సంతకం చేసేందుకు సిద్ధమైన ఓ భార్య.. చివరి క్షణంలో తీసుకున్న నిర్ణయం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. బంధాన్ని తెంచుకునే ఆ నిర్ణయం దగ్గర ఆగిపోయిన ఆమె మనసు.. భర్తను శాశ్వతంగా కోల్పోతాననే బాధతో వెనక్కి తగ్గింది. ప్రేమతో చేసిన ఒక్క పిలుపు వారి మధ్య దూరాన్ని తగ్గించినట్లు ఈ ఘటన తెలియజేస్తోంది. విడాకుల ప్రక్రియలో భాగంగా పత్రాలపై సంతకం చేయాల్సిన సమయంలో భార్య చేతిలోకి కలం తీసుకుంది. అయితే సంతకం చేసేందుకు మాత్రం ఆమె మనసు అంగీకరించలేదు. ఆ సంతకం చేస్తే భర్తతో ఉన్న బంధం శాశ్వతంగా

మాదకద్రవ్యాల నిర్మూలన జాతీయ ప్రాధాన్యం కిషన్ రెడ్డి

- హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల రహిత భారత్‌పై నగర స్థాయి సదస్సు
- యువత, కుటుంబాల భవిష్యత్తుకు డ్రగ్స్ ముప్పు
- తెలుగు రాష్ట్రాలకూ విస్తరిస్తున్న మాదకద్రవ్యాల సమస్య
- డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని సామూహిక ప్రతిజ్ఞ



అమెరికాలో రోడ్డు ప్రమాదం... నల్గొండ యువకుడు మృతి!

- జింక అడ్డురావడంతో అదుపుతప్పిన కారు
- వెనుక నుంచి వచ్చిన వాహనాల ఢీకొట్టడంతో ప్రమాదం
- ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన సాయితేజ
- వారం క్రితమే ఉద్యోగం సాధించానని తల్లిదండ్రులకు సమాచారం



అమెరికా, నవంబర్ 21 (మనప్రజాప్రతినిధి): ఉన్నత చదువులు, ఉజ్వల భవిష్యత్తు కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ యువకుడు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. నల్గొండ జిల్లా మునుగోడుకు చెందిన ఈరమళ్ల సాయితేజ (25) ప్రమాదవశాత్తు మృత్యువాత పడ్డాడు. కారులో ప్రయాణిస్తుండగా రోడ్డుపైకి అకస్మాత్తుగా జింక అడ్డురావడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సాయితేజను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విదేశాల్లో స్థిరపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్న అతడి ఆశలు అర్ధంతరంగా ముగియడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. అందిన సమాచారం ప్రకారం.. సాయితేజ అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లాడు. అక్కడ చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. ఈ క్రమంలో కారులో వెళుండగా రోడ్డుపైకి వచ్చిన జింక అకస్మాత్తుగా అడ్డుగా రావడంతో అతడి కారు దానిని ఢీకొట్టి ఆగిపోయింది. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఇతర వాహనాలు సాయితేజ కారును ఢీకొన్నాయి. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, సంబంధిత సిబ్బంది సహాయంతో సాయితేజను సమీప ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో వైద్యులు అతడు మరణించినట్లు ధ్రువీకరించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర వాహనాల ప్రమేయంపై స్థానిక అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ

ఎస్‌సీఓ నాగరికతల సంభాషణ వేదికను ప్రారంభించిన మోదీ

- తొలి నాగరికతల సంభాషణ సదస్సుకు శ్రీకారం
- ప్రపంచ ఆలోచనా విధానానికి నాగరికతల చర్చలు దోహదం
- సాంకేతికతతో దేశాల మధ్య సాంస్కృతిక అనుసంధానం
- ప్రపంచానికి దిశానిర్దేశం చేసే వేదికగా సదస్సు మోదీ



న్యూఢిల్లీ, నవంబర్ 21 (మనప్రజాప్రతినిధి): షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) తొలి నాగరికతల సంభాషణ వేదికను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రపంచ నాగరికతల మధ్య పరస్పర చర్చలు, సాంస్కృతిక సంబంధాల ప్రాధాన్యతను వివరించారు. సామ్రాజ్యాలు ప్రపంచ పటాన్ని ఎన్నోసార్లు మార్చినప్పటికీ, నాగరికతల మధ్య జరిగిన సంభాషణలు ప్రపంచ ఆలోచనా విధానాన్ని మార్చి మరింత సుసంపన్నం చేశాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌సీఓ నాగరికతల సదస్సు కేవలం సంప్రదాయ కార్యక్రమానికే పరిమితం కాకుండా ప్రపంచానికి దిశానిర్దేశం చేసే వేదికగా మారగలదని అభిప్రాయపడ్డారు.ప్రపంచ చరిత్రలో వివిధ నాగరికతలు పరస్పర సంబంధాల ద్వారా ఎన్నో మార్పులకు కారణమయ్యాయని మోదీ వివరించారు. దేశాల మధ్య భౌగోళిక సరిహద్దులు, రాజకీయ పరిణామాలు మారుతూ వచ్చినప్పటికీ సాంస్కృతిక సంబంధాలు మానవ సమాజాన్ని దగ్గర చేశాయని పేర్కొన్నారు. విభిన్న ప్రాంతాల ఆలోచనలు, సంప్రదాయాలు, జ్ఞానం పరస్పరం పంచుకోవడం ద్వారా ప్రపంచ మేధో వికాసానికి మార్గం ఏర్పడిందని తెలిపారు.21వ శతాబ్దంలో సాంకేతిక పరిజ్ఞానం సాంస్కృతిక అనుసంధానానికి సరికొత్త అవకాశాలను సృష్టించిందని ప్రధానమంత్రి చెప్పారు. గతంలో మన పూర్వీకులు నెలల తరబడి ప్రయాణించాల్సి వచ్చిన మార్గాల్లో ఇప్పుడు అదే దేశాలకు చెందిన ప్రజలు కేవలం కొన్ని సెకన్లలోనే

వయసుపై విమర్శలకు విజయసాయిరెడ్డి వినూత్న సమాధానం!

- మనవరాలు నిష్కతో కలిసి సోషల్ మీడియా వీడియో
- పని చూసి నమ్మాలంటూ విమర్శకులకు బదులు
- వారసత్వ రాజకీయాల మార్పే లక్ష్యమని ప్రకటన
- పీఆర్పీ సభ్యత్వాలపై విజయసాయిరెడ్డి వెల్లడి

అమరావతి, నవంబర్ 21 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల పరివర్తన రాజనీతి పార్టీ (పీఆర్పీ)ని స్థాపించిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తన రాజకీయ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. వినూత్న ప్రచార శైలితో ప్రజల్లోకి వెళ్తున్న ఆయన తాజాగా తన మనవరాలు నిష్కతో కలిసి రూపొందించిన వీడియో ద్వారా సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారారు. దివంగత నందమూరి తారకరత్న కుమార్తె అయిన నిష్కతో జరిగిన సంభాషణలో తన వయసుపై వస్తున్న విమర్శలకు ఆయన సమాధానమిచ్చారు. రాజకీయాల్లోకి ఈ వయసులో రావడం అవసరమా? విశ్రాంతి తీసుకోవచ్చు కదా? అంటూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలను ఈ వీడియోలో ప్రస్తావించారు. తాతా.. ఈ వయసులో రాజకీయాలు అవసరమా, విశ్రాంతి

సోనియా గాంధీ పుట్టిల్లు....మ్యూజియంగా మార్పు!

- ఇటలీలోని బాల్య నివాసానికి చారిత్రక గుర్తింపు
- ఇంటిని కొనుగోలు చేసిన భారత సంతతి వ్యాపారవేత్త
- గాంధీ కుటుంబం నుంచి జ్ఞాపికల సేకరణకు సన్నాహాలు
- పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రణాళిక

ఇటలీ, నవంబర్ 21 (మనప్రజాప్రతినిధి): కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ చిన్ననాటి జ్ఞాపకాలకు నిలయమైన ఇటలీలోని ఆమె పుట్టింటిని మ్యూజియంగా మార్చేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఇటలీలో స్థిరపడిన భారత సంతతికి చెందిన సిక్కు వ్యాపారవేత్త సుఖ్‌దేవ్ సింగ్ కాంగ్ ఈ ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు. ఆరేళ్ల క్రితమే ఆయన ఈ ఇంటిని కొనుగోలు చేయగా, ఇప్పుడు సోనియా గాంధీ బాల్య జీవితానికి సంబంధించిన చారిత్రక జ్ఞాపకాలను భద్రపరిచే ప్రదర్శనశాలగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. ఇందుకోసం అవసరమైన వస్తువులు, ఫొటోలు, పాత పత్రాలను సేకరించేందుకు గాంధీ కుటుంబాన్ని సంప్రదించేందుకు సిద్ధమవుతున్నారు. ఇటలీలోని విసెంజా ప్రావిన్స్ పరిధిలో ఉన్న లూసియానా గ్రామంలో ఈ నివాసం ఉంది. బూడిద రంగు రాళ్లు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ భవనంలో మొత్తం ఆరు గదులు ఉన్నాయి. సోనియా గాంధీ

చివరి క్షణంలో ఆగిన విడాకులు.... ప్రేమతో ఒక్క కౌగిలింత!


మెదటి పేజీ తరువాయి

ముగిసిపోతుందనే ఆలోచన ఆమెను కలచివేసింది. ఎంత ప్రయత్నించినా కలం కదలలేదు.అదే సమయంలో భర్త కూడా విడిపోవడానికి ఇష్టం లేదనే సంకేతాన్ని ఇచ్చాడు. సంతకం చేయవద్దంటూ తల ఊపి సైగ చేశాడు. ఆ ఒక్క క్షణం ఇద్దరి మధ్య ఉన్న భావోద్వేగాలను బయటపెట్టింది. విడిపోవాలనే నిర్ణయం కంటే కలిసి ఉండాలనే భావనే వారిలో బలంగా ఉన్నట్లు కనిపించింది. భర్త సైగను చూసిన భార్య ఒక్కసారిగా కన్నీళ్లు పెట్టుకుంది. చేతిలోని పెన్నును కింద పడేసి, అందరి ముందే భర్తను గట్టిగా కౌగిలించుకుంది. విడాకుల పత్రాలపై సంతకం చేయాల్సిన సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామం అక్కడున్నవారిని భావోద్వేగానికి గురిచేసింది.కొన్నిసార్లు మాటల్లో చెప్పలేని భావాలను ఒక చిన్న సైగ తెలియజేస్తుంది. విడిపోవాలనే నిర్ణయం తీసుకున్నప్పటికీ చివరి క్షణంలో పరస్పర భావాలు బయటపడటంతో ఈ జంట ఒకరినొకరు కౌగిలించుకుంది. అయితే ఈ ఘటన ఎక్కడ, ఎప్పుడు జరిగిందనే వివరాలు అందుబాటులో లేవు.


అమెరికాలో రోడ్డు ప్రమాదం... నల్గొండ యువకుడు మృతి!


మెదటి పేజీ తరువాయి

ఘటనతో అమెరికాలోని తెలుగు విద్యార్థులు, ప్రవాస భారతీయుల్లో విషాదం నెలకొంది.వారం రోజుల క్రితమే ఉద్యోగం సాధించినట్లు సాయితేజ తన తల్లిదండ్రులకు సంతోషంగా చెప్పినట్లు తెలిసింది. కుమారుడు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగంలో స్థిరపడ్డాడని, భవిష్యత్తులో కుటుంబానికి అండగా నిలుస్తాడని ఆశించిన తల్లిదండ్రులకు ఈ దుర్వార్త తీరని వేదనను మిగిల్చింది. ఉద్యోగం సాధించానన్న ఆనందం కుటుంబంలో ఎంతోకాలం నిలవకముందే కుమారుడు విగతజీవిగా మారడం వారిని కలచివేసింది. మునుగోడుకు చెందిన యువకుడు అమెరికాలో మృతి చెందాడన్న వార్త స్థానికంగా విషాదాన్ని నింపింది. సాయితేజ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఈ ఘటనతో శోకసంద్రంలో మునిగిపోయారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి జీవితంలో స్థిరపడాలనుకున్న యువకుడు ఇలా అకాల మరణం చెందడం అందరినీ కలచివేస్తోంది. సాయితేజ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేసే అవకాశం ఉంది.

సోనియా గాంధీ పుట్టిల్లు....మ్యూజియంగా మార్పు!


మెదటి పేజీ తరువాయి



1946 డిసెంబర్ 9న ఇదే ఇంట్లో జన్మించారని, చిన్ననాటి రోజులను ఇక్కడే గడిపారని 52 ఏళ్ల సుఖ్‌దేవ్ సింగ్ కాంగ్ తెలిపారు. ప్రస్తుతం ఈ ఇంటికి 'ఇండియన్ హౌస్' అని పేరు పెట్టారు. భవనంపై భారత మువ్వన్నెల జెండాను ఏర్పాటు చేయడంతో పాటు, బయట 'సోనియా గాంధీ జన్మస్థలం' అని తెలిపే నేమ్‌ప్లేట్‌ను కూడా అమర్చారు. సందర్శకులకు అవసరమైన సహాయం అందించేందుకు ఒక సంరక్షకుడిని సైతం నియమించారు. పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌కు చెందిన కాంగ్ 1992లో ఇటలీకి వలస వెళ్లారు. తొలినాళ్లలో పాడి పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాలు, కర్మాగారాల్లో పనిచేసిన ఆయన క్రమంగా వ్యాపారవేత్తగా ఎదిగారు. 2020లో తన భార్య, కుమార్తె పేర్ల మీద ఈ ఇంటిని కొనుగోలు చేశారు. ఆస్తి పన్నులతో కలిపి ఏటా సుమారు వెయ్యి యూరోలను ఇంటి నిర్వహణ కోసం ఖర్చు చేస్తున్నారు. గతంలో ఈ భవనాన్ని అద్దెకు ఇవ్వాలని, గురుద్వారాగా మార్చాలని పలువురు ప్రతిపాదించినప్పటికీ వాటిని ఆయన కుటుంబం తిరస్కరించింది. సోనియా గాంధీతో పాటు ఆమె పుట్టింటి కుటుంబమైన మైనో కుటుంబానికి సంబంధించిన చారిత్రక జ్ఞాపకాలను భద్రపరచడమే తమ ఉద్దేశమని కాంగ్ స్పష్టం చేశారు.ఈ ఇంటిని ఆధునిక సౌకర్యాలతో కూడిన మ్యూజియంగా అభివృద్ధి చేస్తే ఇటలీకి వచ్చే భారతీయ పర్యాటకులతో పాటు స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో సందర్శించే అవకాశం ఉందని కాంగ్ భావిస్తున్నారు. దీనివల్ల లూసియానా గ్రామీణ ప్రాంతంలో పర్యాటక కార్యకలాపాలు పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని ఆశిస్తున్నారు. సోనియా గాంధీ బాల్యానికి సంబంధించిన చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా ప్రదర్శనశాలను రూపొందించి, సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని అందించాలనేది ఆయన ప్రణాళిక.మ్యూజియం ఏర్పాటుకు అవసరమైన ఫొటోలు, పత్రాలు, ఇతర జ్ఞాపికలను సేకరించేందుకు త్వరలోనే సోనియా గాంధీతో పాటు ఆమె పిల్లలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలవాలని కాంగ్ భావిస్తున్నారు. వారి వద్ద ఉన్న కుటుంబ జ్ఞాపకాలను ప్రదర్శనలో భాగం చేయాలని యోచిస్తున్నారు. సోనియా గాంధీ రచించిన తాజా జ్ఞాపకాల పుస్తకం 'బిలాంగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' విడుదలైన నేపథ్యంలో ఆమె చిన్ననాటి ఇటలీ జీవితం, కుటుంబ నేపథ్యంపై మరోసారి ఆసక్తి పెరిగింది. ఈ నేపథ్యంలో ఆమె పుట్టింటిని మ్యూజియంగా మార్చే ప్రయత్నం సఫలమైతే ఇటలీలోని ఈ నివాసం భారతీయులకు ప్రత్యేక ఆకర్షణగా మారే అవకాశం ఉంది.

మాదకద్రవ్యాల నిర్మూలన జాతీయ ప్రాధాన్యం కిషన్ రెడ్డి


మెదటి పేజీ తరువాయి

హైదరాబాద్, నవంబర్ 21 (మనప్రజాప్రతినిధి): మాదకద్రవ్యాల వినియోగం కేవలం సామాజిక సమస్య మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు, యువతకు, కుటుంబాలకు తీవ్రమైన ముప్పుగా మారుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన మాదకద్రవ్యాల రహిత భారత్ నగర స్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' కార్యక్రమానికి మద్దతుగా ప్రజలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని అడ్డుకోవడం, దేశ భద్రతను బలోపేతం చేయడంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు మాదకద్రవ్యాల నిర్మూలన కూడా దేశం ముందున్న కీలక ప్రాధాన్యంగా మారిందని వివరించారు. డ్రగ్స్ ప్రభావం వ్యక్తుల జీవితాలకే పరిమితం కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజాన్ని కూడా దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.మాదకద్రవ్యాల సమస్య పంజాబ్ రాష్ట్రాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిందని, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ ముప్పు విస్తరిస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బస్తీల నుంచి ఐటీ కారిడార్ల వరకు యువతను లక్ష్యంగా చేసుకుంటున్న ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. దేశానికి అత్యంత విలువైన సంపద యువత అని, వారు వ్యసనాలకు బలికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు.డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వాలు మాత్రమే కాకుండా ప్రజలు, కుటుంబాలు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు కూడా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతలో అవగాహన పెంచడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషి చేస్తామని కిషన్ రెడ్డితో పాటు కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు. హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ ప్రజా చైతన్య ఉద్యమం మరింత విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు.

వయసుపై విమర్శలకు విజయసాయిరెడ్డి వినూత్న సమాధానం!


మెదటి పేజీ తరువాయి



తీసుకోవచ్చు కదా అని కామెంట్లలో అడుగుతున్నారు.. వారికేం చెప్పమంటావ్? అని నిష్క ప్రశ్నించగా విజయసాయిరెడ్డి తనదైన శైలిలో స్పందించారు. ఇప్పుడే వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, ఏడాది పాటు వేచి చూడమని చెప్పాలని సూచించారు. తాను చేసే పనులు నచ్చితే తనకు లైక్ చేయాలని, నచ్చకపోతే విమర్శించే వారికే లైక్ చేయాలని వ్యాఖ్యానించారు. వయసును చూసి గౌరవించవచ్చని, కానీ నమ్మకం మాత్రం చేసే పనులను బట్టే వస్తుందని పేర్కొన్నారు.తన రాజకీయ లక్ష్యాల గురించి కూడా విజయసాయిరెడ్డి ఈ సందర్భంగా వివరించారు. తన అనుభవానికి యువత ఉత్సాహాన్ని జోడించి ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వ, బానిసత్వ రాజకీయ విధానాల్లో మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని ప్రకటించారు. తన పార్టీలో నియంతృత్వ ధోరణులకు తావుండదని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు నిరంకుశ రాజకీయాలకు వ్యతిరేకంగా పీఆర్పీ ఆవిర్భవించిందని తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ విధానాలను మార్చేందుకు ప్రజలు తనతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.ప్రధాన రాజకీయ పార్టీల పాలనా విధానాలపైనా ఆయన విమర్శలు చేశారు. అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం సంక్షేమ పథకాల అమలుతోనే ప్రజల మద్దతు పొందవచ్చనే ఆలోచనకు కాలం చెల్లిందని వ్యాఖ్యానించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించినప్పుడే అధికారంలో కొనసాగే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా సాధించే విజయాలు ఎక్కువకాలం నిలవవని పేర్కొంటూ ప్రత్యర్థి రాజకీయ పార్టీలపై విమర్శలు గుప్పించారు. అయితే ఈ వ్యాఖ్యలు ఆయన రాజకీయ అభిప్రాయాలుగా పేర్కొనాల్సి ఉంటుంది. ఈ నెల 11న పరివర్తన రాజనీతి పార్టీని ఏర్పాటు చేసిన విజయసాయిరెడ్డి ప్రస్తుతం పార్టీ విస్తరణపై దృష్టి సారించారు. ఇప్పటికే ఐదు లక్షలకు పైగా సభ్యత్వాలు పూర్తయ్యాయని ఆయన ప్రకటించారు. యువతను రాజకీయాల్లో భాగస్వాములను చేయడం, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. మనవరాలితో కలిసి చేసిన తాజా వీడియో ద్వారా తన వయసుపై వచ్చిన ప్రశ్నలకు సమాధానమివ్వడంతో పాటు, కొత్త పార్టీ సిద్ధాంతాలు, రాజకీయ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు

ఎస్‌సీఓ నాగరికతల సంభాషణ వేదికను ప్రారంభించిన మోదీ



మెదటి పేజీ తరువాయి

ఒకరితో మరొకరు అనుసంధానం కాగలుగుతున్నారని వివరించారు. సమాచార సాంకేతికత, ఆధునిక సమాచార వ్యవస్థలు దేశాల మధ్య దూరాన్ని తగ్గించి ప్రజల పరస్పర సంబంధాలను సులభతరం చేస్తున్నాయని పేర్కొన్నారు. నాగరికతల మధ్య సంభాషణలు కేవలం గత చరిత్రను గుర్తుచేసుకోవడానికి మాత్రమే కాకుండా భవిష్యత్తు సంబంధాలను బలోపేతం చేయడానికి కూడా ఉపయోగపడాలని మోదీ ఆకాంక్షించారు. వివిధ దేశాల సంస్కృతులు, సంప్రదాయాలు, చారిత్రక అనుభవాలను పరస్పరం తెలుసుకోవడం ద్వారా అంతర్జాతీయ సహకారానికి మరిన్ని అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. ముఖ్యంగా సాంకేతికతను వినియోగించుకుని సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చేరువ చేయవచ్చని వివరించారు. ఎస్‌సీఓ వేదికగా నిర్వహిస్తున్న ఈ తొలి నాగరికతల సంభాషణ సదస్సు అంతర్జాతీయ స్థాయిలో సాంస్కృతిక చర్చలకు కొత్త అవకాశాలను కల్పించనుంది. వివిధ దేశాల మధ్య పరస్పర అవగాహన, చారిత్రక సంబంధాలు, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రపంచ ఆలోచనా విధానానికి కొత్త దిశను అందించే వేదికగా ఈ సదస్సు ఎదగగలదన్న ఆశాభావాన్ని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు.

జీఎస్టీ అధికారి ఇంట్లో రూ.1.86 కోట్ల ఆస్తులు స్వాధీనం!

- లంచం కేసులో పట్టుబడిన సూపరింటెండెంట్
- రూ.10 లక్షలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్టు
- నగదు, విదేశీ కరెన్సీ, బంగారం, వెండి స్వాధీనం
- ఆరు బ్యాంకు ఖాతాలు, పెట్టుబడుల పత్రాల గుర్తింపు





పంచకుల, నవంబర్ 21 (మనప్రజాప్రతినిధి):బిహార్యానాలోని పంచకులలో లంచం కేసులో అరెస్టయిన కేంద్ర వస్తు సేవల పన్నుల శాఖ సూపరింటెండెంట్ నివాసంలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) నిర్వహించిన సోదాల్లో భారీగా నగదు, బంగారం, వెండి, విదేశీ కరెన్సీ బయటపడ్డాయి. మొత్తం సుమారు రూ.1.86 కోట్ల విలువైన ఆస్తులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జీఎస్టీ వ్యవహారాల్లో ఓ ప్రైవేటు సంస్థకు అనుకూలంగా వ్యవహరించేందుకు అక్రమంగా డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ కేసు నమోదు చేసింది. నవంబర్ 19న నిర్వహించిన దాడుల్లో రూ.10 లక్షల లంచం తీసుకుంటుండగా సదరు అధికారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. ప్రైవేటు సంస్థకు సంబంధించిన జీఎస్టీ విచారణలో అనుకూలంగా వ్యవహరించేందుకు సూపరింటెండెంట్ లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందింది. దీనిపై నవంబర్ 19న కేసు నమోదు చేసిన సీబీఐ, అదే రోజు పంచకులలో ఉచ్చు పన్నింది. ఫిర్యాదుదారుడి నుంచి రూ.10 లక్షలు స్వీకరిస్తున్న సమయంలో అధికారిని పట్టుకుని అరెస్టు చేసింది. అనంతరం కేసుకు సంబంధించిన ఆధారాల సేకరణలో భాగంగా ఆయన నివాసంలో మరిన్ని సోదాలు నిర్వహించాలని నిర్ణయించింది.నవంబర్ 20న నిర్వహించిన తదుపరి తనిఖీల్లో భారతీయ కరెన్సీ రూపంలో రూ.24.29 లక్షలు లభించాయి. విదేశీ కరెన్సీ విలువ భారతీయ రూపాయల్లో సుమారు రూ.15.65 లక్షలుగా గుర్తించారు. వీటితో పాటు బంగారు ఆభరణాలు, బంగారు కడ్డీలు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.1.46 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. నగదు, విదేశీ కరెన్సీ, విలువైన లోహాలు కలిపి స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ దాదాపు రూ.1.86 కోట్లకు చేరింది.సోదాల్లో ఆరు బ్యాంకు ఖాతాలకు సంబంధించిన పత్రాలు, వివిధ పెట్టుబడి పథకాల వివరాలు, జీవిత బీమా పాలసీ పత్రాలు కూడా లభించాయి. అంతేకాకుండా పలు స్థిరాస్తులకు సంబంధించిన దస్తావేజులను అధికారులు గుర్తించారు. నిందితుడికి చెందిన వాహనం వివరాలతో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈ పత్రాలు కేసు దర్యాప్తులో కీలక ఆధారాలుగా మారే అవకాశం ఉంది. స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి, ఆర్థిక లావాదేవీల పత్రాలను సీబీఐ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిందితుడితో పాటు ఆయన కుటుంబ సభ్యుల పేరిట ఉన్న ఆస్తులు, పెట్టుబడులు, బ్యాంకు లావాదేవీల వివరాలను సేకరిస్తున్నారు. ఆదాయ వనరులు, ఆస్తుల విలువ మధ్య వ్యత్యాసాలు ఉన్నాయా అనే కోణంలోనూ పరిశీలన జరగనుంది. లభించిన ఆధారాల ఆధారంగా తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని సీబీఐ వెల్లడించింది.

ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతుల రాస్తారోకో



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలం గుర్జకుంట ఎక్స్ రోడ్డు ప్రధాన రహదారిపై వేచారిణి గ్రామ రైతులు ధర్నాకు దిగారు.మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకొచ్చి నెలలు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.మార్కెట్ యార్డు ప్రారంభమై రోజులు గడుస్తున్నా తమ ధాన్యాన్ని పట్టించుకునే వారు లేరని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.విషయం తెలుసుకున్న చేర్యాల తహసీల్దార్ వెంటనే స్పందించి రైతులతో మాట్లాడారు.ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

దేవాలయ భూములను పరిరక్షించాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి, జనగామ నియోజక వర్గం :జనగామ నియో జకవర్గం. కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఆలయ ఈవో శ్రీకాంతరావు కి సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇచ్చిన అనంతరం సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న గుడి అభివృద్ధి కోసం గతంలో భూములు కొనుగోలు చేసినారు అంతేకాకుండా కొమురవెల్లి తో పాటు ఇతర గ్రామాలలో కూడా దేవుని పేరా భూములు ఉన్నాయి కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది భూ కబ్జాకోరులు ఆ భూమిపై కన్ను వేసి భూములను అన్యాక్రాంతం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటికే జాతర సమయంలో జాతరకు వచ్చే భక్తులు పార్కింగ్ ప్లేస్ లేక వెహికల్స్ పెట్టడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చాలా దూరంలో వెహికల్స్ ఆపి నడుచుకుంటు వారు తెచ్చుకున్న లగేజీ పట్టుకొని పిల్లల్ని తీసుకొని ఇక్కడికి రావాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఆలయ అధికారులు స్పందించి వెంటనే అన్యాక్రాంతమవుతున్న భూములను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.జాతర ప్రారంభం మళ్లీ దగ్గరికి వస్తుంది కాబట్టి దేవాలయ పరిసర ప్రాంతాలలో డ్రైనేజీ సమస్య లేకుండా చేసి వీధిలైట్లు వేసి దేవాలయ పరిసర ప్రాంతాలు నీటుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి మండల కార్యదర్శి తాడూరి రవీందర్,మండల కమిటీ సభ్యులు ఉల్లంపల్లి సాయిలు,నీల బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సంబరాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు



మన ప్రజాప్రతినిధి హుజూర్ నగర్ నవంబర్ 21:ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ । హుజూర్నగర్ । నవంబర్ 21 జన విజ్ఞాన వేదిక నిర్వహించిన హుజూర్నగర్ మండల స్థాయి చెకుముకి సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, తార్కిక ఆలోచన, పరిశీలనా నైపుణ్యం, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు నిర్వాహకులు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు భారతదేశపు మొట్టమొదటి RTI ఎక్స్‌ప్రెస్ న్యూస్ యాప్ డౌన్‌లోడ్

మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో దళితుల స్థల వివాదంపై డిఎల్పీఓ కు వినతి.....



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం.సిద్దిపేట జిల్లా,చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గత నలబై సంవత్సరాలుగా బస్టాండ్ వద్ద దళితులు ఆధీనంలో ఉన్న స్థల విషయంలో రేకుల షెడ్డు శిధిల వ్యవస్థకు చేరుకోగా, పాత రేకుల షెడ్డును తొలగించి,దళితులందరి బాగోగుల కోసం,అదే స్థలంలో పునర్నిర్మాణం చేపట్టేందుకు గ్రామపంచాయతీ నుంచి అనుమతి ఇవ్వకుండా గ్రామ సర్పంచ్ నిరాకరిస్తున్న నేపథ్యంలో సదరు స్థలాన్ని గ్రామపంచాయతీలో కలుపుతామని ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో నేడు స్థల విషయం పరిశీలనకు వచ్చిన డీఎల్పీఓ కు దళిత సంఘాల నాయకులు,ఎనమిది మంది వార్డు మెంబర్లు,వివిధ పార్టీల నాయకులు,దళిత యువజన నాయకులు,దళిత మహిళలు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిర్మాణానికి కావలసిన అనుమతులు వెంటనే అందజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

చిన్నకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక నిర్వహణ

ముఖ్య అతిథిగా ఎస్సై చంద్రమోహన్....



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక నవంబర్ 21 చిన్న కోడూరు: చిన్నకోడూరు మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టెస్ట్ ముఖ్యఅతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిన్నకోడూరు చంద్రమోహన్.అదేవిధంగా మండల విద్యాధికారి తిరుపతి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు.విద్యార్థిని విద్యార్థులు టాలెంట్ లో పాల్గొన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ మూడ నమ్మకాలను నమ్మవద్దని శాస్త్రీయంగా ఆలోచించాలని మీరందరూ జీవితంలో గొప్ప వాళ్ళుగా ఎదగాలని అన్నారు. విద్యాధికారి తిరుపతి మాట్లాడుతూ జీవితంలో మీరు బాగా చదువుకొని చిన్నకోడూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు అదేవిధంగా శాస్త్రీయ దృక్పథాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, కొమ్ముగల కనకరాజు,మంజుల, మనోజ మేడం జయకుమారు విద్యార్థులు ,పాల్గొన్నారు

తెలంగాణ ముదిరాజ్ మహాసభ జండా ఆవిష్కరణ



మెదక్ జిల్లా:- మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక : మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మనేగల రామకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బండి గోపాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టి అక్షయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి బండ నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఆంజనేయులు, జిల్లా మహిళా కార్యదర్శి ఎర్రి సాలమ్మ, జిల్లా ప్రచార కార్యదర్శి కుర్తివాడ శేఖర్, యాదగిరి, శ్రీనివాస్, బిమరి కుమార్, నవీన్ ముదిరాజ్ బంధుమిత్రులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



దోమ, ప్రజా ప్రతినిధి, (నవంబర్ 21):దోమ అనుభంద గ్రామమైన ఉదన్ రావ్ పల్లిలో 12 వార్డ్ నెంబర్ నీరటి నరేష్ అన్న నీరటి దస్తయ్య అనారోగ్యంతో మరణించాడు. మరణ వార్త తెలుసుకున్న ప్రజా సేవకుడు గోపాల్ గారి వెంకటేష్ అందుబాటులో లేకున్నా తన తండ్రి గోపాల్ గారి తిరుపతి,మదర్ డైరీ మాజీ చైర్మన్ గోపాల్ గారి శ్రీనివాస్ చేతుల మీదుగా తక్షణ అవసరాల నిమిత్తం ఆ కుటుంబానికి ఐదు వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించి,ప్రగాడ సానుభూతి తెలిపి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాములు, వెంకట రాములు, యాదయ్య, బాలకృష్ణయ్య, రాములు, నవీన్ కుమార్, లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు....

చిన్నకోడూరులో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నవంబర్ 21 చిన్నకోడూరు: సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మయ్య, పంపరి కనకయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిద్దిపేట జిల్లా ఫిషర్‌మెన్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్,రాష్ట్ర మాస్ ప్రచార కార్యదర్శి ప్రభు రాజ్ గంగపుత్ర , పూలమాలలు వేసి గంగపుత్రులకు ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గంగపుత్రులు ధైర్యసాహసాలకు మారుపేరని కొనియాడారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ చేపల వేటను వృత్తిగా కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న గొప్ప వృత్తిదారులు మత్స్యకారులని పేర్కొన్నారు. మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం డైరెక్టర్లు, సలహాదారులు, సభ్యులు, సంఘం నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ మత్స్యకారులదినోత్సవం వేడుకలు

మెదక్ జిల్లా:– ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక : మెదక్ జిల్లా ఏడి పూర్ణిమ, పి సరిస్తూ చీఫ్ ప్రమోటర్ గడప దేవేందర్, సంతోష్ కుమార్, నరేష్ కుమార్, రనేష్, అయ్యోరి లక్ష్మణ్, గజం శేఖర్, పెద్దాపురం రాజు, దాసరి మల్లేశం, బోండ్ల బిక్షపతి,





జంగి ఆంజనేయులు, పెద్దాపురం బిక్షపతి, పిట్ల నవీన్, రైయినుపల్లి చేన్న బోయిన రాములు, లింగపురం సురేష్, తదితరులు పాల్గొన్నారు

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై


అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజనర్సు బహిరంగ క్షమాపణ చెప్పాలి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పై సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు చేసిన ఘాటు,అనుచిత వ్యాఖ్యలను చేర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.శనివారం చేర్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..ప్రజలచే ఎన్నుకోబడిన పార్లమెంట్ సభ్యుడిపై వ్యక్తిగతంగా,హుందాతనం లేకుండా మాట్లాడటం రాజనర్సు కి తగదని, రాజకీయ విమర్శలు ఉంటే అభివృద్ధి,విధానాలపై చేయాలి తప్ప,వ్యక్తిగత దూషణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు" అని అన్నారు.భువనగిరి పార్లమెంట్ పరిధిలో,ముఖ్యంగా సిద్దిపేట జిల్లా జనగామ నియోజకవర్గం లోని మద్దూరు,దూలిమిట్ట చేర్యాల,కొమురవెల్లి అభివృద్ధి కోసం ఎంపీ. చామల కిరణ్ కుమార్ రెడ్డి,అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాంటి వ్యక్తిపై ఇలాంటి భాష వాడటం వల్ల సిద్దిపేట జిల్లా పరువు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజనర్సు,వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని,ఎంపీ కి,ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు,కౌన్సిలర్లు వెలుగల దుర్గయ్య, పోతుగంటి ప్రసాద్,షరీఫా బేగం కాజా,ఒగ్గు మల్లేశం,నాయకులు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం,బండెల మహిపాల్ రెడ్డి,శని గారి బిక్షపతి, పరశురాములు, జహురుద్దీన్,అంబాల రాములు, అంబాలనాగేశ్వరరావు, రమేష్,బుట్టి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



చేయూత పెన్షన్ పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్

మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కుక్కునూరు పల్లి మండలంలోని వివిధ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎంసి చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి తన చేతుల మీదుగా నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లను కోనాయిపల్లి, మేదిని గ్రామాలలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా చేయూత పెన్షన్లను అందిస్తుందని పేర్కొన్నారు. పెన్షన్లు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థికంగా అండగా నిలుస్తాయని తెలిపారు. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ బీమా తో.. పేద కుటుంబాలకు భరోసా

ఎంపీడీఓ చిన్నరెడ్డి...

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 21:తెలంగాణలోని ప్రతి నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని చేగుంట ఎంపీడీఓ చిన్న రెడ్డి అన్నారు. 'ప్రతి ఇంటికి ఒక భరోసా' అనే నినాదంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శనివారం చేగుంట మండల పరిదిలోని చందాయిపేట్ గ్రామం లొ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కుటుంబ పెద్ద కు ఏదైనా అనుకోని ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా జీవిత బీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రతి కుటుంబానికి భద్రత, భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.గ్రామ సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా,తహసిల్దార్ బాల్ లక్ష్మి,ఎంపీడీవో చిన్న రెడ్డి , ఎంపీఓ ప్రకాష్ , మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ ఖాజా అన్వోద్దీన్, ఇరిగేషన్ ఏఈ, మిషన్ భగీరథ, హోసింగ్ ఏఈ రియాజోద్దీన్, టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సేవే లక్ష్యం సేవే మార్గం అనేదే మన ఫౌండేషన్ ఆశయం బీసీ రత్న ముప్పు బిక్షపతి

హైదరాబాద్, (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)హైదరాబాద్‌లోని మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలలో సేవా భావం సేవే లక్ష్యంగా మున్ముందు మరెన్నో కార్యక్రమాలు చేపడతామని మనం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు, బీసీ రత్న అవార్డు గ్రహీత శ్రీ ముప్పు బిక్షపతి అధ్యక్షత వహించి అన్నారు. శనివారం నాడు హైదరాబాదులో లక్డీకపూల్ లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ, "సేవే లక్ష్యం సేవే మార్గం" అనేదే మన ఫౌండేషన్ ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా సమాజంలోని ప్రతి ఒక్కరికీ సేవ చేయాలనే సంకల్పంతో ఫౌండేషన్ ముందుకు సాగుతోందని, సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవారు, నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు, నిరాశ్రయులు, వివిధ రంగాల్లో ప్రతిభ కలిగిన వారికి అండగా నిలవడం ఫౌండేషన్ ప్రధాన కర్తవ్యమని వివరించారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాలను కార్యరూపంలోకి తీసుకువచ్చి అవసరమైన వారికి ప్రత్యక్షంగా సహాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.భవిష్యత్తులో చేపట్టబోయే పలు కీలక కార్యక్రమాలను ఆయన ప్రకటించారు. ముఖ్యంగా జీడిమెట్ల రవి తదితరులు పాల్గొన్నారు.



వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, వారి ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చి, సమాజంలో వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు, కళాకారులు, సాహితీవేత్తలు, సామాజిక సేవకులు, రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు, వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రతిభావంతులను గుర్తించి ఘనంగా సన్మానించనున్నట్లు వెల్లడించారు.సేవ చేయడానికి పదవులు, హోదాలు అవసరం లేదు.. మంచి మనసు, మానవత్వం, సేవాభావం ఉంటే చాలని,సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ సేవా ప్రయాణంలో భాగస్వాములై ఫౌండేషన్ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో చిలక రాజు శ్రీను, గుడేపు దీప,

పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన బుల్లెట్ మాయం

మన ప్రజాప్రతినిధి హుజూర్ నగర్ నవంబర్ 21:రికవరీ కోసం వచ్చిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు షాక్ హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో భద్రపరచిన ఓ రాయల్ ఎన్‌ఫీల్డ్ (బుల్లెట్) వాహనం మాయమవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దొంగతనం కేసులో స్వాధీనం చేసుకున్న ఈ వాహనాన్ని నిబంధనలకు విరుద్ధంగా స్టేషన్ నుంచి బయటకు పంపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అసలేం జరిగింది?గత జూలై నెలలో ఓ దొంగతనం కేసులో భాగంగా వనస్థలిపురం క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఒక బుల్లెట్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి ప్రక్రియ నిమిత్తం ఆ బండిని హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అయితే సదరు స్టేషన్ ఎస్ఐ ఉన్నతాధికారుల అనుమతి గానీ, కోర్టు ఆదేశాలు గానీ లేకుండానే సీజ్ చేసిన ఆ బుల్లెట్ వాహనాన్ని కొందరు స్థానిక నాయకుల సహకారంతో లావాదేవీలు జరిపి స్టేషన్ నుంచి బయటకు పంపినట్లు విశ్వసనీయ సమాచారం.కంగుతిన్న క్రైమ్ బ్రాంచ్ పోలీసులు తాజాగా ఆ వాహనం రికవరీ ప్రక్రియ కోసం వనస్థలిపురం క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హుజూర్‌నగర్ స్టేషన్‌కు వచ్చారు. అయితే స్టేషన్ ఆవరణలో బండి కనిపించక పోవడంతో వారు అవాక్కయ్యారు. ఆరా తీయగా బండి మాయమైన విషయం బయటపడింది. సాక్షాత్తూ పోలీస్ స్టేషన్‌లో ఉంచిన వాహనమే మాయమవడం, అందులో పోలీసు అధికారి పాత్రపై ఆరోపణలు రావడం ఇప్పుడు పోలీస్ శాఖలో కలకలం రేపుతోంది. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



జాతీయ స్థాయి క్రికెట్‌లో ప్రతిభ చాటిన కౌశిక్‌కు ఎస్పీ నరసింహ అభినందనలు

ఆర్థిక సహాయం అందజేత...

సూర్యాపేట: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత వారం మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన 72వ జాతీయ స్కూల్ గేమ్స్‌లో 19 సంవత్సరాల లోపు క్రికెట్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన సూర్యాపేటకు చెందిన అలేటి కౌశిక్‌ను జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్ అభినందించి సన్మానించారు. భవిష్యత్తులో క్రికెట్ రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, క్రీడల్లో ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయికి ఎదగడం ఎంతో అభినందనీయమని, పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో క్రీడల్లో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు. కౌశిక్‌కు జిల్లా పోలీస్ శాఖ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు.అలేటి కౌశిక్ సూర్యాపేట పట్టణంలోని శ్రీ సాయి క్రికెట్ అకాడమీలో కోచ్‌ల పర్యవేక్షణలో క్రికెట్ శిక్షణ పొందుతున్నాడు. శ్రీచైతన్య స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న కౌశిక్ క్రికెట్ జట్టులో ఆల్‌రౌండర్‌గా రాణిస్తూ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. కౌశిక్ తండ్రి రామారావు సూర్యాపేట జిల్లా పోలీస్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరసింహ చారి, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్ఐలు సాయిరాం, అఖిల్, కౌశిక్ తల్లిదండ్రులు రామారావు, స్వాతి, క్రికెట్ కోచ్‌లు శ్రీనివాస్, అరవింద్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దొమ్మాట గ్రామంలో 32 మందికి ఆసరా పెన్షన్లు మంజూరు



(మన ప్రజా ప్రతినిధి నవంబర్ 21):దొమ్మాట: గ్రామంలోని అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న చేయూత ఆసరా పింఛన్ల పథకంలో భాగంగా దొమ్మాట గ్రామానికి చెందిన 32 మందికి పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవి గారి అంజయ్య ఆధ్వర్యంలో, పాలకవర్గ సభ్యుల సమక్షంలో లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాసంగి వరి సాగు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి



గరిడేపల్లి (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో వరి పంట తప్ప మరే ఇతర ఆరుతడి పంటలు పండనందున, రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో వరి పంటను సాగు చేస్తున్నారని, ఈ వేసంగి సీజన్ లో కూడా ఇప్పటికే సాగర్ ఆయకట్టు పరిధిలో రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారని,వేసిన పంటలను కాపాడటానికి సాగర్ ప్రాజెక్టు నుండి ఎడమ కాలువకు నీటిని విడుదల చేయడం ప్రభుత్వానికి తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసీల్దార్ ప్రవంతి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన విషయాలలో నిర్ణయం తీసుకోవడంలో ప్రభుత్వం అలసత్వం చూపుతోందని, వేసంగి వరి సాగు విషయంలో కూడా ప్రభుత్వం ఇంతవరకు స్పష్టమైన ప్రవర్తన చేయనందున సాగర్ ఆయకట్టు పరిధిలో రైతులు నాట్లు వేస్తున్నారని,రైతుల పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 535 అడుగుల నీరు ఉన్నందున, సాగర్ ఎడమ కాలువకు వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తున్న గా స్పష్టమైన ప్రకటన చేసి రైతులలో నెలకొన్న గందరగోళాన్ని తీర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 24 గంటలు కరెంటు కాకుండా కనీసం 12 గంటల కరెంటు అయినా వ్యవసాయానికి ఇస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించాలని ఆయన కోరారు. రైతులకు వ్యవసాయమే జీవనాధారం అని వ్యవసాయం లేకుండా రైతులు బ్రతకలేరని ఆర్థికంగా కూడా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని,వ్యవసాయం చేస్తేనే ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతుల కుటుంబాల జీవనం నడుస్తున్నదని,ప్రభుత్వం రైతుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉంటే, కరెంట్ ఇవ్వలేని పరిస్థితి ఉంటే, ముందుగానే క్రాఫ్ హాలిడే ను ప్రకటించి రైతులకు ఎకరాకు కనీసం 30 వేల రూపాయల ఆర్థిక సహాయం, ఇచ్చి రైతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి,యడ్ల అంజిరెడ్డి, పంగ గోవిందు,ప్రతాని సైదులు, జొన్నలగడ్డ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు

తెలంగాణపై కేంద్రం కక్ష సాధింపు ధోరణి విడనాడాలి



నేరేడుచర్ల మన ప్రజాప్రతి నిధి దినపత్రిక)నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పలనాడు వాటర్ గ్రిడ్ పేరుతో చేపడుతున్న నిర్మాణాలు తెలంగాణకు శాపంగా మారాయని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు శనివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... జలజీవన్ పథకం ముసుగులో సాగర్ జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొల్లగొడుతున్నదని అందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సహకరిస్తుందని ఎనిమిది నెలలుగా నీటి తరలింపు పనులు జరుగుతున్నా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు మౌనంగా చోద్యం చూస్తూ ఉన్నదని బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన మంత్రులు కూడా నైతిక బాధ్యత వహించాలని, తెలంగాణ ప్రభుత్వం యొక్క అనుమతి లేకుండా రాష్ట్రాన్ని కనీసం సమాచార కాకుండా సాగర్ జలాశయం నుంచి భారీగా నీటిని తరలించే నిర్మాణాలు చేపడుతున్నా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు మౌనవహిస్తోందని ఇప్పటికే చంద్రబాబు నాయుడుకు అనుకూలంగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని అపవాదు ఉన్నదని ఈ సంఘటనతో అది మరింత బలపడిందని నాగార్జునసాగర్ కుడివైపు విజయపురి సౌత్ నుంచి జల జీవన్ పథకం పేరుతో పల్నాడు వాటర్ గ్రిడ్ నిర్మాణాలు చేపడుతున్నారని కేంద్ర ప్రభుత్వం ద్వారా 50% సబ్సిడీ నిధులతో సుమారు 1200 కోట్ల వ్యయంతో 510 అడుగుల నీటిమట్టం నుంచి రోజుకు రెండు టీఎంసీలు తరలించే లక్ష్యంతో ఇంటెక్ వెల్ట్ నిర్మిస్తున్నారని 2025 నుంచి పనులు కొనసాగుతున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల శాఖ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు గత ఎనిమిది నెలలుగా పనులు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వానికి అధికారులు తెలవకపోవడం విచిత్రంగా ఉన్నదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సుమారు 12 ఏళ్లు గడుస్తున్నా కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి రావలసిన న్యాయమైన వాట ను కేంద్ర ప్రభుత్వం తేల్చకపోవడం అన్యాయం అని తెలంగాణలో బిజెపి ప్రభుత్వం లేకపోవడం వల్ల ఇక్కడి ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తున్నదని,ఈ తెలంగాణకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆయన హితవు పలికారు ఆయన వెంట ఏఐటియుసి ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ సిపిఐ సీనియర్ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్ ఉన్నారు

ప్రైవేట్ కాలేజీ లపై చర్యలు తీసుకోవాలి



మెదక్ జిల్లా//మన ప్రజాప్రతిని తెలుగు దినపత్రిక :అధిక ఫీజులను అరికట్టాలి యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జగన్ ఇంటర్ పరీక్ష ఫీజు అధికంగా వసూలు చేస్తున్న ప్రవేట్ కాలేజీలపై చర్యలుతీసుకోవాలని ఇంటర్ డి ఐ ఈ ఓ ప్రభావతి మేడం గారికి వినతి పత్రం అందజేసి యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జగన్ మాట్లాడుతూ..... మెదక్ జిల్లాలో మౌలిక సదుపాయాలు లేకుండా ప్రైవేట్ కాలేజీలు నడుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైర్ సెప్టీ , లైబ్రెరీ,లేకపోవడం క్లాస్ రూమ్ లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. వాష్ రూమ్స్ సరిగ్గ లేకపోవడం తాగడానికి వాటర్ లేకపోవడం వంటి సమస్యలు వున్నాయని అర్హత లేని టీచర్స్ తో క్లాస్ లు చెప్పిస్తున్నారని అన్నారు. విద్యార్థుల నుంచి లేని పోనీ ఫీజులు తీసుకుంటున్నారని అన్నారు. మెదక్ గీతా,తూప్రాన్, చైతన్య తూప్రాన్ గీతా, రామాయంపేట, సాయికృప, నర్సాపూర్ ఎల్లెంకి ప్రైవేట్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలని DIEO మేడం గారికి వినతి పత్రం యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందనీ ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్ పాల్గొన్నారు

దోమలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



దోమ, ప్రజా ప్రతినిధి, (నవంబర్ 21):దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు.స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు టీచర్లుగా డీఈవోగా కలెక్టర్లుగా అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారో నిజ జీవితంలో కూడా అలాంటి స్థాయికి ఎదగాలన్నారు. మన గ్రామం తరపున పాఠశాలకు ఎలాంటి మౌలిక వసతులు కావాలన్నా ఎవరైనా బీద విద్యార్థులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే తమకు తోచిన సహాయం అందజేస్తామని, ఎల్లప్పుడూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని, మీరు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలన్నారు. మిమ్మల్ని చూస్తుంటే నా చిన్ననాటి బాల్యం గుర్తుకొస్తుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడమే మా పాఠశాల లక్షమని ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల ఉన్నతిని ఆకాంక్షించి తమ శిష్యులు గొప్ప స్థానంలో ఉన్నారని చెప్పుకునే స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకితరావు విద్యాశాఖ మంత్రిగా కలెక్టర్గా చక్రవర్తి,డిప్యూటీ కలెక్టర్గా అక్షర,డీఈవోగా ప్రణీత్ ప్రధానోపాధ్యాయురాలుగా పి.నందిని వ్యవహరించారు. పదవ తరగతి క్లాస్ టీచర్లు వేణుగోపాల్ వెంకటయ్య ఇతర ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాలి శివ కుమార్ రెడ్డి నేటి కార్యక్రమంలో చక్కని ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.



